క్లుప్తంగా

సమాజ సేవలో ఆదర్శంగా నిలుద్దాం



కొడకండ్ల: అందరం కలిసి ముందుకు సాగుతూ సమాజసేవలో ఆదర్శంగా నిలుద్దామని బెస్ట్ ఫ్రెండ్స్ సొసైటీ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు పెద్దపూడి ప్రసన్నకుమార్ కోరారు. సంస్థ నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఎన్నుకుని ప్రమాణ స్వీకారం చేశారు. గౌరవ అధ్యక్షుడిగా గుగులోత్ రాజేందర్, అధ్యక్షుడిగా ప్రసన్నకుమార్, ఉపాధ్యక్షులుగా కొండ్రాతి నరేష్, నర్మెట్ట మమత, ప్రధాన కార్యదర్శిగా చిలుసాని రవి, కోశాధికారిగా గుర్రం రమేష్, కార్యదర్శులుగా పసునూరి సురేష్, చెరుకు సంధ్యారాణి, సహాయ కార్యదర్శులుగా వల్లూరి సుమన్, నాయిని వెంకన్న, గౌరవ సలహాదారులుగా షేక్ అక్బర్, ఎరుకల రాజు, బోయిని పర్శరాం, మేడ్దుల అశోక్, మధుకర్, సౌజన్య, ఈసీ సభ్యులు అరుణ్‌గోపాల్, కొలిపాక సంపత్‌లు ఎన్నికయ్యారు.

కిషన్‌రెడ్డిని కలిసిన తిరుపతిగౌడ్

జఫర్‌గఢ్: బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిని హైదరాబాద్‌లోని పార్టీ కార్యాలయంలో మండలానికి చెందిన జిల్లా కార్యవర్గ సభ్యుడు బుర్ర తిరుపతిగౌడ్ సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలో ఈ సారి బీజేపీ అభ్యర్థిని గెలిపించే దిశగా ముందుకు సాగుతున్నట్లు కిషన్‌రెడ్డికి వివరించినట్లు తెలిపారు.

సీఐని కలిసిన కాంగ్రెస్ నాయకులు

స్టేషన్‌ఘన్‌పూర్: ఇటీవల ఘన్‌పూర్ సీఐగా బాధ్యతలు స్వీకరించిన సీఐ సట్ల రాజును కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి వరంగల్ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి కొలిపాక సతీష్ ఆధ్వర్యంలో మండల నాయకులు మంగళవారం పోలీస్‌స్టేషన్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీఐకి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సన్మానించారు. కాంగ్రెస్ నాయకులు నీల లింగం, కుంభం ఉపేందర్, నీల రాములు, గుర్రం సోమయ్య పాల్గొన్నారు.

పంపిణీకి సిద్ధంగా బతుకమ్మ చీరలు



బచ్చన్నపేట: రాష్ట్ర ప్రభుత్వం బతుకమ్మ పండుగకు ఆడపడుచులకు ఇచ్చే చీరలు మండల కేంద్రం నుంచి గ్రామాలకు చేరుకున్నాయి. ఈ మేరకు మంగళవారం ఎంపీడీఓ రఘురామకృష్ణ మాట్లాడుతూ గ్రామ పంచాయతీలకు వచ్చిన 14,638 చీరలను జీపీ సిబ్బంది ద్వారా పంపించినట్లు తెలిపారు. చీరలను త్వరలో రేషన్ షాపుల్లో డీలర్లు మహిళలకు అందజేస్తారని తెలిపారు. కార్యక్రమంలో అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, కారోబార్లు, జీపీ సిబ్బంది పాల్గొన్నారు.

ఉత్తమ టీచర్‌కు సన్మానం



జనగామ రూరల్: లయన్స్ క్లబ్ ఆఫ్ ఆబాద్‌చే ఉత్తమ ఉపాధ్యాయురాలుగా అవార్డు అందుకున్న వనబోజు స్రవంతిని మంగళవారం వెంకిర్యాలలో సర్పంచ్ కీర్తి లక్ష్మీనర్సయ్య, హెచ్‌ఎం దూడల రమేష్ సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ అంకితభావంతో పని చేస్తే తప్పనిసరిగా సమాజంలో గుర్తింపు లభిస్తుందని అన్నారు. లలిత, విద్యారాణి, జగదాంబ, స్వరూప, దివ్యా రెడ్డి, రామనర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

హెచ్‌ఎంకు..

దేవరుప్పుల: మండలంలోని మాదాపురం హైస్కూల్‌లో సుదీర్ఘకాలంగా పనిచేసి బదిలీపై వెళ్తున్న హెచ్‌ఎం దాసరి గోవర్ధన్‌ను పాఠశాల యాజమాన్య కమిటీ, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు ఘనంగా సన్మానించారు. సర్పంచ్ గుర్రం స్రవంతి క్రాంతి, ఉపసర్పంచ్ పంజాల శ్రీధర్, ఎస్‌ఎంసీ చైర్మన్ పద్మ, ఎంపీటీసీ యాకు, రమేష్, తిరుపతిరెడ్డి, వసంతరావు, మాధవి, జ్యోతి, రవి, శోభారాణి పాల్గొన్నారు.

కలిసికట్టుగా పని చేయండి

బచ్చన్నపేట: నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా పని చేయాలని బీఆర్‌ఎస్ మండల కోఆర్డినేటర్ ఎండీ ఫిరోజ్ అన్నారు. మంగళవారం గ్రామాల్లో ఆయన పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొని కార్యకర్తలతో సమావేశాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ అధిష్టానం సూచించిన అభ్యర్థి గెలుపునకు కృషి చేయాలన్నారు. కాగా, ఫిరోజ్‌ను నారాయణపురం నాయకులు శాలువాతో సన్మానించారు.

పేదలకు నిలువనీడ కల్పించాలి

దేవరుప్పుల: రాజకీయాలకతీతంగా నిబంధనల మేరకు నిలువనీడ లేని పేదలకు డబుల్ బెడ్రూం ఇళ్లను కేటాయించాలని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, కొడకండ్ల మార్కెట్ మాజీ వైస్‌చైర్మన్ గండిపెల్లి యాకయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని ధర్మాపురంలో ఎలాంటి గ్రామ సభ నిర్వహించకుండా డబుల్ బెడ్రూం ఇళ్లలోకి కొంతమంది ప్రవేశించారు. ఈ విషయమై స్థానిక తహసీల్దార్ హస్సేన్‌కు ఆయన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా యాకయ్య మాట్లాడుతూ ధర్మాపురంలో రెండు పడక గదుల ఇళ్లు నిర్మించి నాలుగేళ్లు అవుతున్నా పంపిణీ చేయకుండా ఎన్నికల వేళ అధికార పార్టీకి అనుకూలంగా ఉన్నవారికే అందజేసే కుట్రలు తగవన్నారు. గ్రామ సభ నిర్వహించి అర్హులైన పేదలకు ఇళ్లు కేటాయించకుంటే కాంగ్రెస్ పక్షాన న్యాయపోరాటం చేపడతామన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు సంగి కుమార్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ వంగాల ఐలుకుమార్, యాకయ్య, మాజీ వార్డ్ మెంబర్ దొపాటి కొమురయ్య, బీసీ సెల్ గ్రామ అధ్యక్షుడు ఆవుల వీరన్న, ఏదుల ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.



తహసీల్దార్‌కు వినతి పత్రం ఇస్తున్న నాయకులు

పాదయాత్రను విజయవంతం చేయాలి



వాల్‌పోస్టర్లు ఆవిష్కరిస్తున్న నాయకులు

జనగామ రూరల్: ఎస్సీ వర్గీకరణ సాధన కోసం అలంపూర్ నుంచి చేపడుతున్న విశ్వరూప మహాపాదయాత్రను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగళ్ల ఉపేందర్ పిలుపునిచ్చారు. ఈ మేరకు మంగళవారం పట్టణంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద పాదయాత్ర వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్లెలను ఏకం చేసి పాలకుల మోసాలను ఎండగట్టి, వర్గీకరణ లక్ష్యంగా మాదిగలు ఐక్యం కావల్సిన అవసరం ఉందన్నారు. ఇందుకు ప్రజలను జాగృతం చేయడానికి మహాపాదయాత్ర ఈనెల 7వ తేదీ అలంపూర్ నుంచి మంద కృష్ణమాదిగ చేపడుతున్నారని తెలిపారు. వచ్చే పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో వర్గీకరణ బిల్లు పెట్టి అమలు చేయాలని డిమాండ్ చేశారు. నాయకులు కొయ్యడ మల్లేష్, చెప్యాల ప్రసాద్, కొడిదేటి కుమార్, నీర్మాల భాస్కర్, గువ్వల రవి, నాగేష్, సోమరాజు పాల్గొన్నారు.

9న 'తండాబాట'

దేవరుప్పుల: ఈ నెల 9వ తేదీన పెద్దతండాలో మంత్రి దయాకర్‌రావు చేపట్టే 'తండాబాట'ను పార్టీ శ్రేణులు విజయవంతం చేయాలని బీఆర్‌ఎస్ మండల సమన్వయకర్త పల్లా సుందర్‌రామిరెడ్డి పిలుపునిచ్చారు. ఈ మేరకు మంగళవారం పడమటితండాలో సమీక్ష సమావేశం నిర్వహించి మాట్లాడారు. పార్టీ మండల అధ్యక్షుడు దయాకర్ గౌడ్, సర్పంచ్ కోక్యనాయక్, ఎంపీటీసీ భగవాన్, భోజ్యా ఉన్నారు.

కాంగ్రెస్ సంకల్పయాత్ర

దేవరుప్పుల: ప్రజావ్యతిరేక పాలన కొనసాగిస్తున్న పాలకవర్గాల తీరును ఎండగడుతూ పల్లెపల్లెన కాంగ్రెస్ పార్టీ సంకల్ప యాత్ర ఈ నెల 5వ తేదీన చేపడుతున్నట్లు పార్టీ మండల అధ్యక్షుడు పెద్ది కృష్ణమూర్తి తెలిపారు. ఉదయం 7:30 గంటలకు రామరాజుపల్లి, మధ్యాహ్నం 01గంటకు నీర్మాలలో పాలకుర్తి నియోజకవర్గ నాయకురాలు హనుమండ్ల ఝాన్సీరెడ్డి ఆధ్వర్యంలో ముఖ్య అతిథిగా ములుగు ఎమ్మెల్యే దనసరి సీతక్క పాల్గొంటారన్నారు. ఈ యాత్రలో ఇంటింటికి కాంగ్రెస్ చేపట్టబోయే కార్యక్రమాలు, ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్, యువతకు, మహిళలకు చేయూత భరోసాతో, కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా ప్రచారం కొనసాగుతుందన్నారు.

మోదీ పాలనలోనే పల్లెల్లో అభివృద్ధి

దేవరుప్పుల: దేశ ప్రధానిగా మోదీ పాలనలోనే పల్లెల్లో అభివృద్ధి సాధ్యమైందని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు బేజాడి బీరప్ప అన్నారు. మంగళవారం పెద్దమడూరులో బీజేపీ బూత్ సంపర్క్ అభియాన్‌పై సమీక్ష సమావేశం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రంలో కేంద్ర నిధుల వాటా, అభివృద్ధిని ఇంటింటా తెలిపి మోసపూరిత పాలన చేస్తున్న కేసీఆర్ నైజాన్ని ఎండగట్టాలని పిలుపునిచ్చారు. సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షుడు దుబ్బ రాజశేఖర్ గౌడ్, మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షుడు అఫ్జల్, మండల ఉపాధ్యక్షుడు కారుపోతుల అశోక్, పెద్దగొని రాజు, సంగి రాజు,గొడిశాల రంజిత్,బబ్బూరి ప్రవీణ్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బీరప్ప

కొనసాగుతున్న కార్మికుల సమ్మె

జనగామ రూరల్: మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే విడుదల చేయాలని కాంగ్రెస్ నాయకుడు చెంచారపు శ్రీనివాస్ అన్నారు. మంగళవారం జిల్లా పరిషత్ కార్యాలయం వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన కార్మికులు చేపడుతున్న సమ్మెకు ఆయన మద్దతు తెలిపి మాట్లాడారు. సమ్మెలో కార్మికులు ఆదిలక్ష్మి, జేబునిస్సా, ఎల్లమ్మ, గంగామణి, లక్ష్మీబాయి, చంద్రకళ, శ్రీలత, స్వర్ణమ్మ, కవిత తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా అష్టదళ పాద పద్మారాధన పూజ



పూజలో పాల్గొన్న భక్తులు

చిల్పూరు: చిల్పూరుగుట్ట బుగులు వేంకటేశ్వరస్వామి సన్నిధిలో మంగళవారం భక్తజనసందోహం నడుమ బంగారు పుష్పాలతో వైభవంగా అష్టదళ పాద పద్మారాధన పూజ నిర్వహించారు. ఆలయ ఈఓ భాగం లక్ష్మీప్రసన్న, చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు ఆధ్వర్యంలో 108 బంగారు పుష్పాలు, వెండి పాదపద్మాలతో అర్చకులు రవీందర్‌శర్మ, రంగాచార్యులు, కృష్ణమాచార్యుల వేదమంత్రాల నడుమ స్వామివారికి ప్రత్యేక పూజ చేశారు. ఆలయంలో ప్రతీ మంగళవారం పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఈఓ, చైర్మన్ తెలిపారు. పీఏసీఎస్ వైస్ చైర్మన్ చిర్రనాగరాజు, కుంచాల సంపత్‌రాజు, వేల్పుల గట్టయ్య, జంగిటి కుమార్, శ్యాంసుందర్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు. హైదరాబాదుకు చెందిన పోతరాజు సురేష్-లక్ష్మి, వెలదండి అశోక్-శిరీష, ఎడ్ల ఆనందరావు-మంజుల, విష్ణు-అక్షిత తదితర జంటలు రూ. 516 చొప్పున అందజేసి సేవాకార్యక్రమంలో పాల్గొన్నారని తెలిపారు.

వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

చిల్పూరు: ఈనెల 6 నుంచి 8వ తేదీ వరకు హైదరాబాద్‌లో నిర్వహించే ఫొటోగ్రఫీ ఎక్స్‌పో వాల్‌పోస్టర్లను మంగళవారం మండల కేంద్రంలో తహసీల్దార్ సరస్వతి, డీటీ విమల, స్థానిక ఎస్సై వినయ్‌కుమార్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఫొటోగ్రాఫర్ల మండల అధ్యక్షుడు రాజేంద్రచారి, ఆర్‌ఐ కల్వల శ్రీనివాస్, సోమ రవికుమార్, నాగరాజు, కుమార్, వరప్రసాద్, వద్దుల కుమార్, సంతోస్, శ్రవణ్, రాజేష్, శేఖర్ పాల్గొన్నారు.



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ తదితరులు

'అబద్ధాలను ప్రజల్లోకి తీసుకెళ్తున్న కడియం'

లింగాలఘణపురం: లెక్చరర్‌గా విద్యా బుద్ధులు నేర్పించిన ఎమ్మెల్సీ కడియం శ్రీహరి ప్రజల్లోకి అబద్ధాలను తీసుకెళ్తున్నాడని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దిలీప్‌రెడ్డి విమర్శించారు. మంగళవారం మండలంలోని చీటూరు, కిష్టగూడెం, కుందారంలో గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన సమావేశాల్లో పాల్గొన్నారు. నెల్లుట్లలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడితో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. దేవాదుల సృష్టికర్త అని చెప్పుకుంటున్న కడియం శ్రీహరి టీడీపీ హయంలో తట్టమట్టి కూడా తీయలేదని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోనికి వచ్చిన అనంతరం ప్రాజెక్టులన్నీ పూర్తి చేశామని, బీఆర్‌ఎస్ చేసిందేమీ లేదని అన్నారు. ఎమ్మెల్సీగా, డిప్యూటీ సీఎంగా ఉండి మండలానికి ఏం చేశాడో, నియోజకవర్గానికి చేసిందేమిటో చెప్పాలన్నారు. ఓట్ల కోసం దిగజారుడు రాజకీయాలు చేస్తున్నాడని, ప్రాజెక్టులు, ఉచిత విద్యుత్, ఫీజు రీయంబర్స్‌మెంట్ ఎవరు ఇచ్చారో చర్చకు సిద్ధమా అంటూ సవాల్ విసిరారు. సర్పంచ్ విజయ్‌మనోహర్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ అనిల్, మండల అధ్యక్షుడు సంపత్, మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీలతారెడ్డి, నాయకులు రాజిరెడ్డి, సదానందం, రవి, ఉపేందర్, మూర్తి, శేఖర్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న దిలీప్‌రెడ్డి

బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం

తరిగొప్పుల:మండలంలోని అంకుషాపూర్ శివారు బంజరుపల్లికి చెందిన పోతంగుల్ మల్లమ్మ అనారోగ్యంతో సోమవారం మృతిచెందింది. కాగా మంగళవారం మల్లమ్మ పార్థివదేహాన్ని బైకని కొమురవ్వ ట్రస్ట్ వ్యవస్థాపకుడు బాలరాజు సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బాధితకుటుంబ సభ్యులకు రూ.5 వేలు ఆర్థిక సాయం అందజేశారు. కత్తుల సాయిరెడ్డి, సాంబారి కృష్ణమూర్తి, యాకూబ్ ఉన్నారు.

కామారెడ్డి గూడెంలో..

దేవరుప్పుల: మండలంలోని కామారెడ్డి గూడెం గ్రామానికి చెందిన చింత ముత్తయ్య మృతి చెందాడు. కాగా, బాధిత కుటుంబాన్ని బీఆర్‌ఎస్ మండల సమన్వయ కర్త పల్లా సుందర్‌రాంరెడ్డి పరామర్శించి ఆర్థికసాయం అందజేశారు. పార్టీ మండల ప్రధాన కార్యదర్శి చింత రవి, అధికార ప్రతినిధి సుడిగెల హనుమంతు, పార్టీ గ్రామ అధ్యక్షుడు గిరియాదవ్, ప్రధాన కార్యదర్శి మహేష్, యాదవ రెడ్డి, మహమ్మద్ జాకీర్, సోమయ్య ఉన్నారు.



తరిగొప్పుల: ఆర్థిక సాయం అందజేస్తున్న బాలరాజు

చేయూత

స్టేషన్‌ఘన్‌పూర్: డివిజన్‌కేంద్రంలోని 8వ వార్డుకు చెందిన మునిగెల వెంకటమ్మ ఇటీవల మృతిచెందింది. బాధితకుటుంబానికి మాజీ సర్పంచ్ ఇల్లందుల ప్రతాప్ కుమారుడు, బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు ఇల్లందుల రాజనారాయణ చేయూతను అందించారు. బాధిత కుటుంబ సభ్యులకు 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. ముందుగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఇల్లందుల శ్రీధర్, గట్టు చిరంజీవి, వినయ్, మునిగాల యాదగిరి, రమేష్, విజయ్ పాల్గొన్నారు.

ముదిరాజ్‌లకు సముచిత స్థానం కల్పించాలి

స్టేషన్‌ఘన్‌పూర్: రానున్న అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా అన్ని రాజకీయ పార్టీలు ముదిరాజ్‌లకు జనాభా ప్రాతిపదికన సముచిత స్థానం కల్పించాలని ఎక్స్ సర్వీస్‌మెన్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు, ముదిరాజ్ సంఘం రాష్ట్ర నాయకుడు, డాక్టర్ కల్నల్ భిక్షపతి డిమాండ్ చేశారు. డివిజన్‌కేంద్రంలోని ముదిరాజ్ కమ్యూనిటీ భవనంలో మంగళవారం ఏర్పాటు చేసిన ముదిరాజ్, మత్స్యకార్మిక సంఘం ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇప్పటికే బీఆర్‌ఎస్ తమ పార్టీ అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థులను ప్రకటించిందని, ముదిరాజ్‌ల నుంచి ఏ ఒక్కస్థానంలోనూ అవకాశం కల్పించక పోవడం సమంజసం కాదన్నారు. రాష్ట్రంలో 62 లక్షల ముదిరాజ్‌లున్నారని, బీఆర్‌ఎస్ అధిష్టానం వారిపై వివక్ష చూపుతూ కేవలం ఓటు బ్యాంకుగానే వాడుకుంటుందని విమర్శించారు. రాజకీయ పార్టీలకు అతీతంగా ముదిరాజ్‌లు ఐక్యం కావాలని, రానున్న ఎన్నికల్లో ముదిరాజ్‌లకు అవకాశం కల్పించిన పార్టీలకే తమ మద్దతు ఉంటుందన్నారు. ఏ రాజకీయ పార్టీ అయినా ముదిరాజ్‌లను విస్మరిస్తే ముదిరాజ్‌ల చేతిలో తగిన గుణపాఠం తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం జనగామ పట్టణ నాయకులు పిట్టల కుమార్, యుగేందర్, ఘన్‌పూర్ మండల అధ్యక్షుడు నీల లింగం, ఘన్‌పూర్ మత్స్యశాఖ చైర్మన్ మునిగెల వెంకటేశ్వర్లు, కార్యదర్శి గోనెల అనీల్, ఎంపీటీసీ మునిగెల రాజు, ఉపసర్పంచ్ నీల ఐలయ్య, మునిగెల రాజు, ఎం.రమేష్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కల్నల్ భిక్షపతి

కార్మిక గర్జన సభకు తరలిరావాలి



వాల్‌పోస్టర్లు ఆవిష్కరిస్తున్న నాయకులు

జనగామ రూరల్: హక్కుల సాధన కోసం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో చేపట్టే భవన నిర్మాణ కార్మిక గర్జన సభకు అధిక సంఖ్యలో కార్మికులు తరలిరావాలని సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు సీహెచ్ రాజారెడ్డి అన్నారు. ఈ మేరకు మంగళవారం పట్టణంలోని గబ్బెట గోపాల్‌రెడ్డి భవనంలో సభ వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. సమస్యల పరిష్కారం కోసం జనగామ పట్టణంలోని ప్రెస్టెన్ జూనియర్ కళాశాల మైదానంలో ఈనెల 8వ తేదీన భవననిర్మాణ కార్మిక గర్జన సభ నిర్వహిస్తున్నామని తెలిపారు. శ్రీనివాస్, జనార్దన్, సాయన్న, సుగుణమ్మ, రమేష్ పాల్గొన్నారు.

లెర్నింగ్ లైసెన్స్‌ల పంపిణీ

కొడకండ్ల: మండలంలోని రామవరం గ్రామానికి చెందిన 150 మందికి ఎర్రబెల్లి ట్రస్ట్ ఆధ్వర్యంలో అందించిన డ్రైవింగ్ లెర్నింగ్ లైసెన్స్‌లను మంగళవారం మంత్రి క్యాంపు కార్యాలయంలో మండల బీఆర్‌ఎస్ అధ్యక్షుడు సిందె రామోజీ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రామోజీ మాట్లాడుతూ యువత లైసెన్స్‌లు లేకుండా ఇబ్బందులు పడకూడదని, ఆర్థికభారమై లైసెన్స్‌లు పొందడంలేదనే ఉద్దేశ్యంతో మంత్రి ట్రస్ట్ ద్వారా ఉచితంగా లైసెన్స్‌లు అందిస్తున్నారని చెప్పారు. కార్యక్రమంలో యూత్ అధ్యక్షుడు సతీష్‌గౌడ్, రణధీర్, మల్లేష్, మల్లారెడ్డి, నర్సింహస్వామి, నవీన్, శ్రీను పాల్గొన్నారు.



డ్రైవింగ్ లైసెన్స్‌లు పంపిణీ చేస్తున్న రామోజీ

కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులు ప్రారంభం



చిల్పూరు: మండలంలోని లింగంపల్లిలో మంగళవారం మహిళా కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులకు సర్పంచ్ ఏదునూరి రవీందర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఎమ్మెల్సీ కడియం శ్రీహరి కృషి ఫలితంగానే మహిళా కమ్యూనిటీ భవనం నిర్మాణానికి రూ. 10 లక్షల నిధులు మంజూరయ్యాయని తెలిపారు. వీఓఏలు రమాదేవి, వైష్ణవి, రవళి, ఎం. రమాదేవి, సునీత, రమ, రవీందర్, సత్తయ్య, ఉప్పలయ్య పాల్గొన్నారు.

కమిటీ ఎన్నిక



పాలకుర్తి టౌన్: గ్రామ పంచాయతీ ఉద్యోగుల సంఘం మండల అధ్యక్షుడిగా మండల కేంద్రానికి చెందిన నక్కల సోమన్నను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఆ సంఘం మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా జరుపుల సురేందర్, ప్రధాన కార్యదర్శిగా ధరావత్ శ్రీను, సహాయ కార్యదర్శి పోగు అయోధ్య, గాదెపాక సుశీల, కోశాధికారిగా అనుములు కుమార్, సోషల్ మీడియా ఇన్‌చార్జ్‌గా గాదెపాక పరంజ్యోతి తదితరులు ఎన్నికయ్యారు.

అసంపూర్తిగా రోడ్డు పనులు



నినాదాలు చేస్తున్న శంకర్‌నాయక్ తదితరులు

దేవరుప్పుల: ధర్మ పురం, పొట్టిగుట్ట మధ్య అసంపూర్తిగా ఉన్న బీటీ రోడ్డు పనులను పూర్తిచేయాలని సేవాలాల్ సేనా జిల్లా అధ్యక్షుడు ధరావత్ శంకర్ నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం రోడ్డుపనులు పరిశీలించి ప్రజల ఇబ్బందులపై మాట్లాడారు. రెండు కిలోమీటర్ల వరకు బీటీ రోడ్డు నిర్మాణం పనులు చేపట్టి ఏడాది గడుస్తున్నా కంకర పరిచి వదిలివేయడంతో వ్యవసాయదారులు, ప్రయాణికులు, ద్విచక్ర వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇక్కట్లకు గురవుతున్నారన్నారు. ఇలాంటి ఇబ్బందులు ఉన్నా పనులు చేయించడంలో పర్యవేక్షణ అధికారులు నిర్లక్ష్యం చేయడం తగదన్నారు. యుద్ధప్రాతిపదికన రోడ్డు పనులు చేపట్టకుంటే ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. ధరావత్ స్వామి, సురేందర్ అజయ్, చంద్రు, సుజాత, ఐపద్మ, సుధాకర్ పాల్గొన్నారు.

పాఠశాలల అభివృద్ధికి ప్రభుత్వం కృషి



మాట్లాడుతున్న ఎంపీపీ నాగజ్యోతి

బచ్చన్నపేట: ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషికి చేస్తుందని ఎంపీపీ బావండ్ల నాగజ్యోతికృష్ణంరాజు అన్నారు. ఈ మేరకు మంగళవారం మండలంలోని పలు గ్రామాల్లో అభివృద్ధి పనులకు ఎంపీపీ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నారాయణపురంలో రూ.6.50 లక్షలతో అదనపు తరగతి గది, అంగన్‌వాడీ గది, మన్‌సాన్‌పల్లిలో రూ.6.88 లక్షలతో అదనపు తరగతి గది, ప్రహరీ నిర్మాణాన్ని ఎంపీపీ నిధుల నుంచి చేపడుతున్నామని చెప్పారు. బీఆర్‌ఎస్ మండల కోఆర్డినేటర్ ఎండీ ఫిరోజ్, సర్పంచ్‌లు మానసపేట రవీందర్‌రెడ్డి, పంజాల తారశ్రీధర్ గౌడ్, ఎస్‌ఎంసీ చైర్మన్లు మంజుల, బాలకృష్ణ, శ్రీనివాస్, ఎంపీటీసీ లతశ్రీ పాల్గొన్నారు.

లఖింపూర్‌ఖేరి ఘటనకు వ్యతిరేకంగా నిరసన

పాలకుర్తి టౌన్: ఉత్తర్‌ప్రదేశ్ రాష్ట్రంలోని లఖింపూర్ ఖేరిలో రైతులపై కార్లు నడిపి చంపిన కేంద్ర సహాయ మంత్రి అజయ్‌మిశ్రా తనయుడు ఆశిష్ మిశ్రాను కఠినంగా శిక్షించాలని మంగళవారం మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో ఏఐకేఎస్, సీఐటీయూ, ఐద్వా మండల కమిటీల ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు రాపర్తి సోమయ్య మాట్లాడుతూ సంయుక్త కిసాన్ మోర్చా-కార్మిక సంఘాలు జాతీయస్థాయిలో ఇచ్చిన పిలుపులో భాగంగా లఖింపూర్‌ఖేరిలో రైతులు, విలేకరి మృతికి కారణమైన అజయ్ మిశ్రాను మంత్రి వర్గం నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు చిట్యాల సోమన్న, సోమ సత్యం, మాచర్ల సారయ్య, భూక్య చందు నాయక్, బచ్చు శ్రీలత పాల్గొన్నారు.

ప్రజా సంఘాల ఆధ్వర్యంలో..

జఫర్‌గఢ్: లఖింపూర్‌ఖేరిలో రైతులను కార్లతో తొక్కించి చంపిన ఆశిష్ మిశ్రాను కఠినంగా శిక్షించాలని డిమాండ్‌చేస్తూ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో మండల కేంద్రంలో నాయకులు, కార్యకర్తలు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బీజేపీకి వ్యతిరేకంగా పెద్ద పెట్టున నినాదాలు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ లఖీంపూర్‌ఖేరిలో రైతుల మృతికి కారణమైన కేంద్ర సహాయ మంత్రి అజయ్ మిశ్రాను మంత్రి వర్గం నుంచి తొలిగించి, ఆయన కుమారుడు ఆశిష్ మిశ్రాను శిక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి వడ్లకొండ సుధాకర్, రైతు సంఘం మండల ప్రధాన కార్యదర్శి నక్క యాకయ్య, నల్లతీగల శ్రీనివాస్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.



పాలకుర్తి టౌన్: నిరసన తెలుపుతున్న ప్రజా సంఘాల నాయకులు



జఫర్‌గఢ్‌లో..

ఎల్లమ్మ పండుగకు విరాళం



చిల్పూరు: మండలంలోని పల్లగుట్టలో చిందుయక్షగాన కళాకారులు నిర్వహించుకునే ఎల్లమ్మ పండుగ కోసం చిల్పూరుగుట్ట ఆలయ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు మంగళవారం రూ. 20 వేల విరాళం అందజేశారు. ఈ సందర్భంగా కుల పెద్దలు విరాళం అందజేసిన చైర్మన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. సర్పంచ్ బొట్టు మానస, ఉప సర్పంచ్ బత్తిని శ్రీనివాస్, బీఆర్‌ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు నగందుల రత్నాకర్‌రెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ చిర్రనాగరాజు, దార రజనికుమార్, జీడీ సంపత్, ఇసురం యాదగిరిలు ఉన్నారు.